అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 24 జూలై 2025 పేజీలు : 04


# సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

- మీ సొంత మండలంలో ఏడాదిలో 12 కోట్లు నిధులతో రోడ్లు వేశాం
- గత ఐదేళ్లలో నువ్వు ఎన్నిరోడ్లు వేశావో చెప్పాలని ప్రకాష్‌రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్
- ఆత్మకూరులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి అనూహ్య స్పందన



సీసీ రోడ్లును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**ఆత్మకూరు జూలై 23 ప్రభాతవార్త**

మీ సొంత మండలం ఆత్మకూరులోనే ఒక్క ఏడాదిలోనే రూ,12 కోట్లు నిధులతో వివిధ పథకాల ద్వారా రోడ్లు నిర్మాణం,వివిధ అభివృద్ధి పనులు చేశామని ,గత మీ పాలనలో ఐదేళ్లలో నువ్వు ఎన్ని రోడ్లు వేశావో సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్ విసిరారు.బుధవారం మండల కేంద్రంలో గల భగత్‌సింగ్‌కాలనీ,జయరాంకాలనీలో ప్రభుత్వం తలపెట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంను ఎమ్మెల్యే పరిటాల సునీత నిర్వహించారు.గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్య క్రమానికి అనూహ్య స్పందన వచ్చింది.స్థానిక తెదేపా నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెకు ఘన స్వాగతం పలికారు.మెదటగా భగత్‌సింగ్‌కాలనీ,జయరాంకాలనీలో 50 లక్షలతో రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లులను స్థానిక నాయకులు,అధికారులతో కలిసి ప్రారంభించారు.సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్తూ తెదేపా ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమం కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు.అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 15.20 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను 6 మంది లబ్దిదారులకు,మహిళా సంఘాలకు 2 కోట్ల రుణాల చెక్కులను ఎమ్మెల్యే

మిగతా 2లో...

# రాయదుర్గం పట్టణ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- హెచ్ ఎల్ సి నుండి తాగునీటి పంపింగ్ ప్రారంభించిన శాసనసభ్యులు కాలవ



నీరు విడుదల చేస్తున్న కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం జూలై 23, ప్రభాతవార్త**

రాయదుర్గం పట్టణానికి రాబోయే 20 సంవత్సరాల పాటు ఎలాంటి మంచినీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారాన్ని చేపడుతున్నట్లు శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. రాయదుర్గం పట్టణ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కు తాగునీరు సరఫరచేసే తుంగభద్ర ఎగువ కాలువ పంపింగ్ స్టేషన్లో బటన్ నొక్కి బుధవారం పంపింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ... గత సంవత్సరం వేసవిలో తాగునీటి ఎద్దడి ఎదురు కాకుండా సమ్మర్ ట్యాంకులో సమృద్ధిగా నీటి నిల్వలు ఉండేలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామన్నారు. దాంతో వేసవిలో పట్టణ ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య రాకుండా చేయగలిగామన్నారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా ముందుగానే రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి నిలువ చేసుకోవడం మన బాధ్యతగా భావిస్తూ పంపింగ్ చేపట్టామన్నారు. పట్టణంలో ప్రధాన తాగునీటి పైపుల అత్యవసర మరమ్మతు పనుల కోసం రూ.40 లక్షలు ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను కోరామన్నారు. పనులు చేసుకోగలిగితే అన్ని ప్రాంతాలకు తాగునీటిని సక్రమంగా అందించడానికి అవకాశం ఉందన్నారు. ఇదే కాకుండా దాదాపు రూ.76 కోట్లతో రాయదుర్గం పట్టణానికి రాబోయే 20 సంవత్సరాల వరకు ఎలాంటి మంచినీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రక్షిత నీటిని అందించడం కోసం ప్రతిపాదనలు రూపకల్పనచేసి ప్రభుత్వానికి సమర్పించామన్నారు. టెండర్లు ఆహ్వానించగా మొదట్లో ఎవరు ముందుకు రాలేదన్నారు. జిందాల్ సంస్థ అక్కడ పైపులు తయార చేస్తున్నందున వాళ్ళ యాజమాన్యాలతో కూడా చెప్పామన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటు చేశారు కాబట్టి ఇక్కడ అవసరాలు తీర్చాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశామన్నారు. అమృత్ టు కింద పనులు పూర్తి చేసి శాశ్వత పరిష్కారాన్నీ చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, ప్రశాంతి, బుళ్లారి జ్యోతి, నటకశాల హనుమంతు,మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి,బండి చిన్న, పైతోట రామంజి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇస్తాం

- ఇళ్ల పట్టాల పంపిణీకి, ఇళ్ల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయండి
- హౌసింగ్, రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- క్యాంప్ కార్యాలయంలో ఆర్డీఓ, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులతో సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, జులై 23 ప్రభాతవార్త బ్యూరో**

ఇళ్ల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణాల్లో గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా చూసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిటాల శ్రీరామ్, ఆర్డీఓ కేశవనాయుడు, హౌసింగ్ పీడీ, డీఈ, ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల ఎంపీడీఓలతో, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్ ఎంత వరకు వచ్చింది, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, బి.ఎల్.సి. హౌసింగ్ కార్యక్రమం వంటి వాటిపై ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. ఎన్టీఆర్ హౌసింగ్ 2016 నుండి 2019 వరకు పెండింగ్‌లో ఉన్న ఇళ్లను మొబైల్ యాప్‌లో సర్వే గురించి కూడా తెలుసుకున్నారు. 2021 నుంచి 2024 వరకు మంజూరైన ఇళ్లలో ఇప్పటి వరకు ఎన్ని పూర్తయ్యాయి. ప్రస్తుతం నిర్మాణ దశలో ఏవైనా ఉన్నాయా, అసలు ఇళ్ల పట్టాలు తీసుకుని పొజిషన్‌లో లేని వారి వివరాలు పూర్తి స్థాయిలో ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు ఇచ్చినా స్వాధీనంలో లేని వాటిని తిరిగి తీసుకోవాలన్నారు. అసలు కొంత మందికి ఎక్కడ పట్టాలు ఇచ్చారో కూడా చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి వివరాలను సేకరించాలని సూచించారు. ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన జీఓ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి3సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు ప్రభుత్వ స్థలాలు ఎక్కడున్నాయి. లేదా ప్రైవేటు స్థలాల్లో తీసుకునేందుకు ఎక్కడ వీలుందన్నది పరిశీలించాలన్నారు. ఇళ్లు లేని ప్రతి ఒక్కరి వివరాలు తెలుసుకుని.. వారికి పట్టాలు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గత ప్రభుత్వంలోగా వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండకుండా రెవెన్యూ, హౌసింగ్ అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి పటిష్ట చర్యలు తీసుకోండి

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**శ్రీ సత్యసాయి జిల్లా, జూలై23, ప్రభాతవార్త ప్రతినిది**

మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలు, రవాణాను అరికట్టడానికి జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో మాదకద్రవ్యాల నివారణ, అక్రమ రవాణా నిరోధంపై జిల్లా ఎస్పీ రత్న, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల మూల సరఫరా రవాణాను అరికట్టేందుకు జిల్లాలో పటిష్టమైన నిఘా చర్యలు చేపట్టాలని చెప్పారు. విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, వర్కర్లు ను లక్షయంగా చేసుకొని సరఫరా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మాదకద్రవ్యాల విక్రయాలను జరిగే చోట గట్టి నిఘా ఉంచాలన్నారు. జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం ఈగల్ అనే సంస్థను ప్రారంభించడం జరిగిందన్నారు. గంజాయి నేరస్తులపై పి ఐ టి ఎన్ డి టి ఎస్యాక్ట్ 1988 క్రింద డిటెన్షన్ చేయబడుతుందని అన్నారు. డ్రగ్స్ ద్వారా సంపాదించిన ఆస్తులను ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ చేసి జప్తు చేయాలని అన్నారు. విద్యా సంస్థలకు 100 మీటర్ల పరిధిలో ఎటువంటి పొగాకు ఉత్పత్తులను అమ్మ రాదని, అలా అమ్మిన ఎడల సి ఓ పి టి ఏ యాక్టు కింద చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి విద్యా సంస్థలలో ఈగల్ క్లబ్స్ త్వరగా ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని, జిల్లా ఒకేషనల్ ఆఫీసర్ లను ఆదేశించారు. రైళ్లలోనూ నిరంతరం జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్, లోకల్ పోలీస్, ఈగల్ సెల్ సభ్యులు జాయింట్ ఆపరేషన్స్ చేయడం ద్వారా ప్రజలకు భద్రతపై హామీ ఇచ్చారు. జిల్లాలో ఈగల్ సెల్ సభ్యులు చురుకుగా ఉన్నారని ప్రజలలో డ్రగ్స్ జోలికి వెళ్లకుండా చేయాలని, డ్రగ్స్ మహమ్మరి బారినపడి జీవితం నాశనం చేసుకోకూడదని అన్నారు. ప్రభుత్వం " డ్రగ్స్ వద్దు బ్రోఖీ అని నినాదం ఇచ్చిందన్నారు.అక్రమ డ్రగ్స్ వాడకం, రవాణాపై సమాచారం కోసం ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్: 1972 ఉందని సమాచారం తెలుపాలని, తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ప్రతి మెడికల్ షాప్ నందు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎన్ ఆర్ ఎక్స్ టాబ్లెట్స్ విక్రయించరాదని అన్నారు. పట్టణానికి దూరంలో పాడుబడిన భవనాలను గుర్తించి నిఘా ఉంచాలని అన్నారు.జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసు కోవడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఈగల్ టీమ్స్ ద్వారా మాదకద్రవ్యాల నిరోధం, వాడకంపై ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్టల్ నందు డ్రగ్స్ వినియోగం జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. స్కూల్, కాలేజీ, హాస్టల్స్ మరియు దాబాలలో, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల్లో బోర్డులు... మత్తు పదార్థాల నివారించే పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,ధర్మవరం ఆర్డిఓ మహేష్, జిల్లా పంచాయతీ అధికారి సమత, ఐ సి డి ఎస్ పి డి శ్రీదేవి, పోలీస్ అధికారులు, జిల్లా ఈగల్ సెల్ ఆర్ ఎస్ ఐ కె. శ్రీహరి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, ఆడపిల్లల భద్రత ప్రధాన లక్ష్యం

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ



మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

**అనంతపురం న్యూటౌన్, జూలై 23 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని మహిళలు, ఆడపిల్లల భద్రత మహిళా కమిషన్ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ శ్రీమతి రాయపాటి శైలజ తెలిపారు.

బుధవారం అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో జిల్లా మహిళా శిశు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళల సంక్షేమం, భద్రత సాధికారతపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. రాయపాటి శైలజ పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి, సదస్సులో భాగంగా మహిళా భద్రత పై ఏర్పాటుచేసిన సంతకాల సేకరణ ఫ్లెక్సీపై సంతకం చేశారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. మహిళల హక్కులు కాపాడడానికి, మహిళల రక్షణ సంక్షేమానికి మహిళలపై వివిధ రకాల హింస, దారుణాలను నివారించడానికి ప్రభుత్వం ద్వారా మహిళా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి మహిళల చట్టాలపై సంపూర్ణ అవగాహన ఎంతో ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ.. పాఠశాలలు ,కళాశాలలోని విద్యార్థినీలు కూడా ఇప్పటినుండే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక చట్టాలతో పాటు మహిళల రక్షణ,భద్రత మరియు సాధికారతలపై చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం ఎక్కడైనా ఏదైనా ఒక ఘటన జరిగినప్పుడే కాకుండా వాటిని ముందస్తుగా నివారించడానికి చర్యలు తీసుకోవడం ప్రధానమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళా భద్రతకు కట్టుబడి ఉందన్నారు. రాయలసీమ ప్రాంతంలో బాల్య వివాహాలు, గృహహింస, మహిళ ఉద్యోగుల వేధింపులు, మైనర్ బాలికలపై వేధింపులు తదితర ఫిర్యాదులు వస్తున్నందున క్షేత్రస్థాయిలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వాటన్నింటిని నివారించడానికి కమిషన్ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాలేజీలో చదువుతున్న అమ్మాయిలు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. అలాగే ఏదైనా సమస్య ఎదురైతే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. యువతులు ఎక్కువగా మోసపూరిత మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ప్రభావితులై సమస్యలను తెచ్చుకోవద్దని సూచించారు. తమ భవిష్యత్తును నష్టపోకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుటకు కృషి చేయాలని తెలిపారు. బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఎవరైనా వెంటబడి వేధిస్తే భయపడకుండా హెల్ప్ లైన్ నెంబర్లకు ధైర్యంగా ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. వన్ స్టాప్ సెంటర్, పోష్ యాక్ట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జరిగిన విషయాలను తల్లిదండ్రులకు, సదస్సుకు హాజరు కాని సహచర విద్యార్థినిలకు తెలియజేయాలని చైర్పర్సన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు సంబంధించి చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మహిళలు పిల్లలు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించడంలో భాగంగా కమిషన్ జిల్లాల పర్యటన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా చేపట్టిన కార్యక్రమాల స్టాల్ ను సందర్శించారు. అలాగే గృహహింస చట్టంపై రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం చైర్‌పర్సన్

మిగతా 2లో...

# బిరబిరా పరుగులిడుతున్న కృష్ణమ్మ..!

- హంద్రీనీవా కాలువలో పరవళ్లు తొక్కుతున్న కృష్ణా జలాలు
- రాగులపాడు 8వ లిఫ్ట్‌లో ప్రారంభమైన నీటి పంపింగ్
- బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్‌కు నీటి విడుదల
- మూడు పంపులతో దాదాపు 900 క్యూసెక్కుల నీరు ఎత్తిపోత





రాగులపాడు లిఫ్ట్ నుండి 2 పంపుల ద్వారా కాలువకు విడుదలవుతున్న కృష్ణా జలాలు, హంద్రీనీవా ప్రధాన కాలువలో ప్రవహిస్తున్న కృష్ణా జలాలు

**ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త**

రాయలసీమకు వరప్రసాదిని అయిన హంద్రీనీవా కాలువలో కృష్ణమ్మ పరుగులిడుతోంది. ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంవద్ద హంద్రీనీవా కాలువపై ఏర్పాటు చేసిన 8వ ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్‌కు మంగళవారం చీకటి పడ్డాక నీరు చేరింది. దీంతో మధ్యాన్నానికి 3 పంపులను ఆన్‌చేసి బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్‌కు 900 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నీటి మట్టం పెరిగేకొద్ది ఒక్కొక్కటిగా పంపులను ఆన్ చేయడం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ఈనెల 17న కర్నూల్ జిల్లా మల్యాలవద్ద నుండి కాలువకు నీటిని విడుదల జరుగగా గత ఏడాది ఆగస్టు 1న నీటిని విడుదల చేశారు. రాగులపాడు లిఫ్ట్ నుండి ఆ నీటిని తోడి బెలుగుప్ప మండలంలోని 1.69 టీఎంసీల సామర్థ్యంగల జీడిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి సామర్థ్యంలో నింపడానికిగాను కాలువకు వదులుతున్నారు. ఈ ఏడాది హంద్రీనీవా కాలువకు 40 టీఎంసీల నీటిని కేటాయించిన విషయం తెలిసిందే. అంతే కాకుండా ఆగస్టు రెండు వారంలో విడుదల చేయాల్సి ఉండగా దాదాపు 20 రోజులు ముందుగానే నీటిని జూలైలోనే విడుదల చేస్తున్నారు. అంతే కాకుండా హంద్రీనీవా కాలువను 3,650 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయడం మరో విశేషం.

## జరుగని డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువల నిర్మాణాలు:

హంద్రీనీవా కాలువకు గత 13 సంవత్సరాలుగా కృష్ణా జలాలు వస్తున్నా పెండింగ్‌లోవున్న డిస్ట్రిబ్యూటీరీలు, పిల్ల కాలువల నిర్మాణాలు పూర్తి చేయడంపై ప్రభుత్వాలు దృష్టి సారించకపోవడం విమర్శలకు తావిస్తోంది. హంద్రీనీవా కాలువను 3,650 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేసినట్టే డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువల నిర్మాణం కూడా పూర్తి చేసివుంటే బాగుండేదని రైతులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా కాలువలో ఈ ఏడాది ముందుగానే కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుండటంతో కాలువ చుట్టుప్రక్కల భూములు కల్గిన వివిధ గ్రామాల రైతులు ఆ నీటిని వాడుకొని పంటలు పెట్టుకోవడానికిగాను లక్షలాది రూపాయలు వ్యయం చేసుకొని కాలువవద్ద మోటార్లు బిగించుకొని కిలోమీటర్ల చొప్పున పైప్‌లైన్లు వేసుకునే పనిలో నిమగ్నమవుతున్నారు. కాలువకు 2013 నుండి నీరు వస్తుండగా అక్కడక్కడా ఆయకట్టుకు, చెరువులకు నీరు వెళుతుండగా కొందరు రైతులు భూములను బీడుకు పెట్టుకోలేక లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టుకొని కాలువ నీటిని వాడుకొంటున్నారు. హంద్రీనీవా తొలిదశలో ఉరవకొండ నియోజకవర్గంలో 80వేల ఎకరాల ఆయకట్టుకు అధికారికంగా నీరు అందాల్సి ఉంది. అదేవిధంగా ఆమిద్యాల-రాకెట్ల గ్రామాల మధ్య 10వేల ఎకరాలకు నీటిని అందించే ఎత్తిపోతల పథకం పనులను కూడా పూర్తి చేస్తే ఉరవకొండ ప్రాంతం సస్యశామల ం అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# పవర్‌గ్రిడ్ పనుల వద్ద కొనసాగుతున్న పోలీసుల పహారా..!

- ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి ప్రత్యేక పర్యవేక్షణ - తాడిపత్రిలో తాత్కాలికంగా సద్దుమణిగిన ఉద్రిక్త వాతావరణం



రాయలచెరువులో టవర్ నిర్మాణం వద్ద ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి పర్యవేక్షణ



ఎస్సైసీఐలతో పరిస్థితిని సమీక్షిస్తున్న ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి

**యాడికి(తాడిపత్రి), జులై 23, ప్రభాతవార్త**

ఇటీవల వివాదాస్పదంగా మారిన పవర్‌గ్రిడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన టవర్ల నిర్మాణపు పనుల వద్ద పోలీసుల పహారా బుధవారం కూడా కొనసాగింది. మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డికి, పవర్‌గ్రిడ్ అధికారులకు మధ్య గత వారం రోజులుగా వివాదం కొనసాగుతున్న విషయం విదితమే. ఈ వివాదం పోలీసుల దృష్టికి పోవడం, దాడికి పాల్పడిన జేసీ ప్రభాకర్ రెడ్డి అనుచరులపై కేసు నమోదు కావడం, పోలీసుల బందోబస్తుతో పవర్ గ్రిడ్ పనులు కొనసాగడం వంటి వరుస పరిణామాలతో ఏకంగా ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరిపై జేసీ ఉగ్రరూపం ప్రదర్శించడం చర్చనీయాంశంగా మారింది. ఏఎస్పీ ఇంటి వద్దకు తన భార్య, కోడలితోనూ, పవర్‌గ్రిడ్ పనుల వద్దకు రైతులతోనూ వచ్చి ధర్నా చేస్తానని జేసీ ప్రభాకర్‌రెడ్డి సోమవారం హెచ్చరించడంతో మంగళవారం, బుధవారం తాడిపత్రి ప్రాంతంలో ఉద్రిక్త వాతవారణం నెలకొంది. మంగళవారం ఏఎస్పీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేయడం, అదే రోజు పట్టణ, రూరల్ సీఐలు, ఎస్సైలు వెళ్లి జేసీకి నచ్చచెప్పడం,ప్రభుత్వ, పార్టీ పెద్దలు కూడా జోక్యం చేసుకొని జేసీకి సర్దిచెప్పడం వంటి చర్యలతో పరిస్థితి చక్కబడిందని సమాచారం. దీంతో ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి బుధవారం రాయలచెరువు సమీపంలోని వివాదాస్పద స్థలం వద్దకు వచ్చి పనులను పర్యవేక్షించారు. అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పర్యవేక్షించాలని సీఐ, ఎస్సైలకు ఆయన సూచించారు. యాడికి, పెద్దవడుగూరు సీఐలు ఈరన్న, రామసుబ్బయ్య, ఎస్సైలు వెంకటరమణయ్య, ఏఎస్సైలు వెంకటేష్, విజయ గౌరి, రాములతో పాటు 21 మంది ఏఆర్ కానిస్టేబుళ్లు, 18 మంది స్పెషల్ పార్టీ పోలీసులు, 6 మంది సివిల్ కానిస్టేబుళ్లు రాయలచెరువు-వేములపాడు జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేస్తున్న టవర్ వద్ద బందోబస్తు నిర్వహించారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి వైపు నుంచి ఎటువంటి ఆందోళన లేదని తెలిపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. గుంతకల్లు నుంచి కొలిమిగుండ్ల వరకు తాడిపత్రి ప్రాంతం మీదుగా దాదాపు 220 టవర్ల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉన్నట్లు, ప్రభుత్వం నిర్దేశించిన మేరకే రైతులకు పరిహారం అందిస్తున్నట్లు పవర్‌గ్రిడ్ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# విద్యాశాఖ నిర్లక్ష్యం...హెచ్‌ఎం లేక జీతాలకు ఇక్కట్లు..!

- టీచర్లు, సిబ్బందికి జూలై నెల జీతాలు కష్టమే - ఇది కెఎస్‌ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని పరిస్థితి

**అనంతపురం న్యూటౌన్, జూలై 23 ప్రభాతవార్త**

బోధన, బోధనేతర సిబ్బంది జీతాలకు బిల్లులు పెట్టడానికి హెచ్‌ఎం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెల జీతాలు బిల్లులు పెట్టడానికి మరో రెండు రోజులు మాత్రమే గడువు వుంది. అయితే ఇప్పటి వరకు హెచ్‌ఎంను నియామించకపోవడం విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనం.



జిల్లా కేంద్రంలో నగరపాలకసంస్థ కార్యాలయం పక్కన ఉన్న కెఎస్‌ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుండి పదో తరగతి వరకు 1450 మంది విద్యార్థినీలు చదువుతున్నారు. అంతే కాకుండా 48 టీచర్లు, ఆరు మంది నాన్ టీచింగ్ ఉద్యోగులు కూడా పనిచేస్తున్నారు. అక్కడ రెగ్యులర్ హెచ్‌ఎంగా పనిచేస్తున్న నారాయణ గత నెల జూన్‌లో పదవీ విరమణ పొందారు. అయితే వెంటనే రెగ్యులర్ హెచ్‌ఎంను నియామించడానికి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులదే. రెగ్యులర్ హెచ్‌ఎం లేకపోతే అదే పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ టీచర్‌కు హెచ్‌ఎం (ఎఫ్‌ఏసీ)గా అదనపు బాధ్యతలు అప్పగించాల్సివుంది. కానీ అక్కడ పనిచేస్తున్న 48 మంది టీచర్లలో 14 మంది సీనియర్లు టీచర్లు హెచ్‌ఎం (ఎఫ్‌ఏసీ) బాధ్యతలును నాట్ విల్లింగ్ ఇచ్చారు. వారి తర్వాత ఉన్న టీచర్ లక్ష్మిదేవి విల్లింగ్ ఇవ్వడం ఆ టీచర్‌కే విద్యాశాఖ అధికారులు తాత్కాలికంగా ఇన్‌చార్జ్ హెచ్‌ఎంగా బాధ్యతలు అప్పగించారు. అయితే పలు కారణాల వలన ఆ టీచర్ కూడా తనకు హెచ్‌ఎం బాధ్యతలు వద్దు అని చెప్పడంతో విద్యాశాఖ అధికారులు ఎవరికి హెచ్‌ఎం (ఎఫ్‌ఏసీ) బాధ్యతలు అప్పగించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులకు జూలై నెల జీతాల బిల్లులను ఈనెల 26వ తేదీలోపే ట్రెజరీకి పంపించాలి. లేకపోతే ఆగస్టు 1వ తేదీకి జీతాలు రావు. అంతే కాకుండా తాజాగా జరిగిన టీచర్ల బదిలీల్లో ఈ పాఠశాలకు 18 మంది కొత్త టీచర్లు బదిలీపై వచ్చారు. వీరికి జూన్ నెల జీతాలు కూడా రాలేదు. వీరికి రెండు నెలల జీతాలు, మిగిలిన టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులకు జూలై నెల జీతాలు చెల్లించడానికి ఒకటి, రెండు రోజుల్లో విద్యాశాఖ అధికారులు సీనియర్ టీచర్‌కు హెచ్‌ఎం (ఎఫ్‌ఏసీ)గా అదనపు బాధ్యతలు అప్పగిస్తే అవకాశం ఉంటుంది. అయితే ఆ విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

## నాకు హెచ్‌ఎం బాధ్యతలు వద్దు : కెఎస్‌ఆర్ హైస్కూల్ ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం లక్ష్మిదేవి

.హెచ్‌ఎం (ఎఫ్‌ఏసీ)గా బాధ్యతలు తీసుకోవడానికి 14 మంది సీనియర్ టీచర్లు విల్లింగ్ ఇవ్వకపోవడంతో నేను తీసుకోవడానికి విల్లింగ్ ఇచ్చాను. అయితే కొన్ని కారణాల వలన నాకు హెచ్‌ఎం (ఎఫ్‌ఏసీ)గా బాధ్యతలు వద్దు అని అధికారులకు తెలియజేశాను.

## విల్లింగ్ ఇవ్వలేదు : అనంతపురం డీవైఈవో శ్రీనివాసరావు

కెఎస్‌ఆర్ బాలికల ఉన్నత పాఠశాల రెగ్యులర్ హెచ్‌ఎం నారాయణ గత నెల పదవీ విరమణ పొందారు. హెచ్‌ఎం (ఎఫ్‌ఏసీ)గా బాధ్యతలు ఇవ్వడానికి సీనియర్ టీచర్లను అడిగితే 14 మంది నాట్ విల్లింగ్ ఇచ్చారు. ఆ తర్వాత 15వ నెంబర్ గల టీచర్ లక్ష్మిదేవి విల్లింగ్ ఇచ్చారు. కానీ తర్వాత ఆమె కూడా నాట్ విల్లింగ్ ఇచ్చారు. ఇదే విషయాన్ని డీఈవోకు ఫైల్ పంపించాము.

## వెంటనే చర్యలు తీసుకుంటాం : డీఈవో ఎం.ప్రసాద్ బాబు

కెఎస్‌ఆర్ గర్ల్స్ హైస్కూల్‌కు హెచ్‌ఎం (ఎఫ్‌ఏసీ) బాధ్యతలు ఇవ్వాలని డీవైఈవో నుండి తమకు ప్రతిపాదనలు వచ్చాయో లేదో తెలియదు. ప్రతిపాదనలు వచ్చి ఉంటే వాటిని పరిశీలించి వెంటనే ఆర్జేడీకి పంపిస్తాం. జీతాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటాం.

02ATP27_02ATP27.qxd 23-07-2025 PM 10:49 Page 1



## గ్రామాల పరిశుభ్రతకే స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్

కంబదూరు, జూలై 23, ప్రభాతవార్త



చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్పీసీఈఓ శివశంకర్

గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని లక్ష్యంతోనే కేంద్ర ప్రభుత్వం ఖిస్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ నిర్వహిస్తోందని జడ్పీ సీఈవో శివశంకర్ అన్నారు. ఈ సందర్భంగా కంబదూరు మండలం పాళ్యారు గ్రామంలోని చెత్త సంపద కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. జడ్పీ సీఈవో శివశంకర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు గ్రామాలలోని ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను సేకరించాలని సూచించారు. ప్రజలంతా కూడా చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త బుట్టలో వేసుకోవాలన్నారు. ఇలా చేయడం వలన గ్రామాల్లోని వీధులు శుభ్రంగా ఉంటాయని తెలియజేశారు. తడి చెత్తను ,పొడి చెత్తను సక్రమంగా వేరు చేస్తున్నార అని పారిశుద్ధ్య కార్మికులను అడిగి తెలుసుకున్నారు. సీఈఓ వెంట ఇన్చార్జి ఎంపీడీవో తిప్పయ్య, డిప్యూటీ ఎంపీడీవో లీలాబాయి, సర్పంచ్ లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి సురేష్, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు ఉన్నారు.

## వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుని ఖండించిన వైసీపీ నాయకులు

### లేని లిక్కర్స్ స్కాం కేసుని ఉన్నట్టుగా చూపించి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారు.



మీడియాతో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

కంబదూరు, జూలై 23, ప్రభాతవార్త

వైఎస్సార్ సీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుని కంబదూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించారు. ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ అక్రమమన్నారు. ఈ మేరకు పలువురు నాయకులు బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల తరపున పోరాడే వారి గొంతు మూయించే కార్యక్రమం తప్ప మరొకటి కాదని తెలియజేశారు. వరుసగా మూడుసార్లు ఎంపీగా ఎన్నికైన మిథున్ రెడ్డిని బలవంతపు వాంగ్మూలం ద్వారా తప్పుడు కేసులో ఇరికించారని కూటమి ప్రభుత్వంపై వారు మండిపడ్డారు. టిడిపీ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారని ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్య అని అన్నారు. లేని లిక్కర్ స్కాం కేసును ఉన్నట్టుగా చూపించి ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తుందని వైసీపీ నాయకులు దుయ్యబట్టారు. సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలపై దృష్టి పెట్టకుండా వైసిపీ నేతల అక్రమ అరెస్టులపై దృష్టి పెట్టడాన్ని వారు తప్పుపట్టారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టుల కుట్రలకు పాల్పడుతుందన్నారు. ప్రజల గుండెల్లో వైఎస్ఆర్సీపీ పాతుకుపోయిందని మీ కుట్రలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భయపడదని ,రానున్న రోజుల్లో చంద్రబాబు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీదేవమ్మ భీమేష్, వైసీపీ మండల కన్వీనర్ కదిరిదేవరపల్లి హనుమంత రాయుడు ,పట్టణ కన్వీనర్ వడ్డే వెంకటప్ప, జిల్లా బూత్ విభాగం కార్యదర్శి నీలి శంకరప్ప, మల్లేష్, ఆర్టిఐ తాలూక కన్వీనర్ కిరణ్,నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు దాదు, వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ కార్డుల ద్వారా తమ మద్దతును ప్రకటిస్తున్న విద్యార్థి ,విద్యార్థినీలు





ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

శెట్టూరు జులై, 23 ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మంపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "సేవ్ ఆర్డీటీ - సేవ్ అనంత" అనే నినాదంతో పోస్టార్డు ఉద్యమం నిర్వహించబడింది. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ (విదేశీ సహాయ నియంత్రణ చట్టం) మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా కి. విద్యార్థి విద్యార్థినీలు. పోస్టార్డులు ద్వారా విజ్ఞప్తి పంపారు. ఈ పోస్టార్డులలో "అనంత పేద ప్రజల విద్యా ప్రధాత ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ" చేయాలి గ్రామస్తులు స్పష్టంగా వ్యక్తపరిచారు. ఆర్డీటీ సంస్థ ఈప్రాంతంలో పేదలఅభివృద్ధికి దశాబ్దాలుగా నిస్వార్థంగా సేవలందిస్తున్నద ని, విద్య, వైద్యం, ఉపాధి, దివ్యాంగుల పునరావాసం, మహిళా శక్తీకరణ వంటి రంగాల్లో సంస్థ దశలను మార్చిందని ప్రజలు అభిప్రాయపడ్డారు. ఆర్డీటీ పరిరక్షణ సమితి సభ్యులు ప్రజలతో కలిసి ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఈఉద్యమం అనంతపురం జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో స్పందనకు దారి తీస్తుందని నిర్వాహకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ వినతిని పరిగణలోకి తీసుకొని తగిన నిర్ణయం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. విద్యార్థి విద్యార్థినీలు. మహాదేవ. శ్రీధర్. లక్ష్మణ్. ఈరన్న. చందు. సుకుమార్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు చెత్త సేకరించండి ఎంపీడిఓ

బ్రహ్మ సముద్రం జులై 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని సంతే కొండాపురం పంచాయతీలో ఆకస్మికంగా ఇంటింటి చెత్త సేకరణకార్య కార్యక్రమము ను ఎంపీడీవో రంగనాయకులు అకస్మిక తనిఖీ నిర్వహించారు. కోనాపురం గ్రామంలో చెత్త సేకరణ పంచాయతీ వారు ప్రతిరోజు చేస్తున్నారా లేదా అని ప్రజల ద్వారా తెలుసుకోవడం మరియు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది ప్రజల కూడా ప్రతిరోజు ఉదయం 6 గంటలకు చెత్త సేకరణ వాహనం వస్తుంది అని కాలనీ యందు ప్రజలు చెప్పడంతో చాలా సంతోషమని తెలియజేశారు అదేవిధంగా ప్రజలకు డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ ఇంటి పరిసరాలయందు పరిశుభ్రంగా ఉంచుకొని సిసి రోడ్ల పైన ఎవరూ కూడా నీరు వదలకుండా ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల వనిత మల్లి పంచాయతీ కార్యదర్శి అనిత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం

కంబదూరు, జూలై 23, ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏవో మహేష్

కంబదూరు మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం నందు బుధవారం ఏవో మహేష్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై కార్యాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మహేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ,2005 ప్రకారం ప్రజలు అడిగిన సమాచారాన్ని తిరిగి వివరాలను సమాచార రూపంలో ఇవ్వడం రికార్డులను భద్రపరుచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

డి.హిరేహాళ్ జూలై 23 ప్రభాతావార్త



గోడ పత్రికలను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజలకు, అన్నదాతలకు భారమయ్యే స్మార్ట్ మీటర్లు ఏర్పాటును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శ నాయకుల లోకేష్ డిమాండ్ చేశారు. బుధవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటుకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గోడపత్రికలు విడుదల చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు అమలుపరుస్తున్న స్మార్ట్ మీటర్లు రైతులకు, ప్రజలకు తీవ్రభారం మోపుతున్నాయని ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ప్రభుత్వాలు అన్నదాతలు, ప్రజలను,ఆదుకోవాలంటే పాత మీటర్లను కొనసాగించే విధంగా కనీసం రాష్ట్ర ప్రభుత్వమైనా తగిన నిర్ణయం తీసుకొని రైతులు, ప్రజల విశ్వాసాన్ని పొందాలని గోడ పత్రికలను విడుదల చేసిన ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పై ఎన్నికల్లో ఇచ్చిన హామీని విస్మరించి మాటతప్పి స్మార్ట్ మీటర్లను విద్యుత్ వినియోగదారుల ఇళ్లకు బిగించి వారిపై అధిక భారాం మోపడం ఏమిటని సిపిఎం నాయకులు ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజల పై అధిక విద్యుత్ చార్జీలతో ట్రూ అప్ చార్జీలతో మోయలేని భారం మోపిందని అన్నారు. మూలిగే నక్కపై తాటికాయబడ్డ చందంగా ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించి ప్రజలపై అధిక భారం మోపడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్ వేయడంవల్ల ప్రీపెయిడ్ రీఛార్జ్, అదేవిధంగా మీటర్‌కు పదివేల రూపాయలు వినియోగదారుల మీద భారంపడుతుందని వారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానంను అమలు పరచి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మరో బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమ పోరాటంకు అవకాశం ఇవ్వకుండా స్మార్ట్ మీటర్లు ఏర్పాటును వెంటనే ఉపసంహరించుకొని ట్రూ అప్ చార్జీలు రద్దుచేసి విద్యుత్ చార్జీలను తగ్గించాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించారు. లేకపోతే రాబోవురోజుల్లో విద్యుత్‌వినియోగదారులను సమీకరించివిద్యుత్ కార్యాలయాలను ముట్టడిస్తామని వారుహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు వెంకటేశులు, వన్నూరు స్వామి, అంజని, శంకరప్ప, నాగేష్ పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు పరమేశ్వరప్ప మృతి



పరమేశ్వరప్ప (ఫైల్‌ఫోటో)

రాయదుర్గం జూలై 23ప్రభాతవార్త

రాయదుర్గం 30 ఏళ్లుగా వివిధ పత్రికాలో పాత్రికేయునిగా సేవలు అందించిన నేత్రపల్లి గ్రామానికి చెందిన పరమేశ్వరప్ప (62) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. గుమ్మగట్ట మండలం నేత్రపల్లి గ్రామానికి చెందిన పరమేశ్వరప్ప సంవత్సరం నుంచి కిడ్నీ సమస్యతో బాధపడుతూ తీవ్ర అస్వస్థతకు గురై అనంతపురం ఆస్పత్రిలో మృతి చెందారు దీంతో ఏపీడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షుడు కమలాక్షుడు తో పాటు మరికొందరు సీనియర్ పాత్రికేయులు గుడేకోట శివకుమార్ మద్దిలేటి ప్రభాకర్ వన్నప్ప నాకోటి నారాయణ సత్తన్న ఈనాడు శివకుమార్ మాంతేస్ నాయక్ అనిల్ రాము ఈరన్న మహేష్ పరమేశ్వరప్ప స్వగ్రామా మైన నేత్రపలికి చేరుకొని పార్తివదేహానికి పూలమనేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా పరమేశ్వరప్ప గత 30 సంవత్సరాలు నుంచి వార్త సాక్షి విశాలాంధ్ర ఆంధ్రప్రభ పత్రికల్లో పని చేస్తూ సేవలందించారు. సందర్భంగా ఏపీడబ్ల్యూజే నాయకుడు కమలాక్షుడు మాట్లాడుతూ పరమేశ్వర కుటుంబానికి ప్రభుత్వపరంగా గాని యూనియన్ పరంగా గాని సాయం సహకారాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు

## స్మార్ట్ మీటర్లను అడ్డుకుందాం

### - అదానీ కోసం ప్రజలపై భారాలు తగదు

### - బిహెచ్ రాయుడు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

బెలుగుప్ప, జులై 23 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కార్పొరేట్లకు మేలు చేస్తూ ప్రజలపై భారాలు మోపేలా వ్యవసాయ పంపుసెట్లు గృహాలు, ఇతర వాటికి ఏర్పాటు చేయనున్న స్మార్ట్మీటర్లను ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలని మండల రైతులకు ప్రజలకు కార్మికలకు పిలుపునిచ్చారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఆపాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం స్థానిక హమాలి ఆఫిసులో సమావేశం నిర్వహించారు. రైతు సంఘం మండల కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు మాట్లాడుతూ.. స్మార్ట్ మీటర్లు బిగించే కార్యక్రమాన్ని ప్రభుత్వం వేగవంతం చేసిందన్నారు. అనుమతి లేకుండా, మోసపు మాటలు చెప్పి గృహాలకు వీటిని బిగించే కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని బిగిస్తే ప్రజలపై మోయలేని భారం పడుతుందన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల కగిలే నష్టాలను గుర్తించి ప్రతి ఒక్కరూ దీనిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 5న అన్ని విద్యుత్ కార్యాలయాల ముందు విద్యుత్ వినియోగదారులతో నిరసనలు, ధర్నాలు చేస్తామన్నారు. రైతులు కార్మికులు ప్రజలందరూ ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి, మండల రైతు సంఘం నాయకులు నరసింహాలు, లక్ష్మిరెడ్డి, పురుషోత్తం, కృష్ణ, మూర్తి, సిఐటియు మండల కార్యదర్శి బి.కె బీమన్న, హమాలి యూనియన్ నాయకులు మరెన్న, మల్లిఖార్జున్న, వెంకటేశలు, పాతన్న, తిమ్మప్ప పాల్గొన్నారు.

## ఎంపీఆర్‌కు 450 క్యూసెక్కుల నీరు విడుదల..!

### -పీఏబీఆర్‌కు నీటి తరలింపు వాయిదా వేసిన అధికారులు

### -ఈనెల 10న టీబీ డ్యాం నుండి హెచ్ఎల్‌సీకు నీటి విడుదల

ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త

ఎంపీఆర్‌కు (మిడ్ పెన్నార్ రిజర్వాయర్)అధికారులు బుధవారం 450 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈనెల 10వ తేదీన కర్నాటకలోని తుంగభద్ర జలాశయం నుండి హెచ్ఎల్‌సీకు నీటిని విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే నీరు మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్దగల హెచ్ఎల్‌సీ రెగ్యూలేటర్‌కు చేరుకున్నాయి. కాలువలో రాష్ట్ర సరిహద్దువద్ద 900 క్యూసెక్కుల నీరు వస్తుండగా నింబగల్లు రెగ్యూలేటర్ దాటుకొని కాలువలో 450 క్యూసెక్కుల నీరు పారుతోంది. దీంతో హెచ్ఎల్‌సీ అధికారులు మోపిడి గ్రామంవద్దగల లింక్ ఛానల్ నుండి ప్రస్తుతానికి కేవలం ఎంపీఆర్‌కు మాత్రమే వచ్చిన నీటిని వచ్చినట్లు వదలుతున్నారు. పీఏబీఆర్‌కు నీటి విడుదలను వాయిదా వేసినట్లు తెలుస్తోంది. కాగా మోపిడి గ్రామం వద్ద కూలిపోయిన పీఏబీఆర్, శిథిలమైన ఎంపీఆర్ లింక్ ఛానల్ పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. ఈ ఏడాది డ్యాం భద్రత దృష్ట్యా తుంగభద్ర జలాశయంలో 80 టీఎంసీలకు మించి నీటిని నిలువ చేయవద్దని నిపుణులు సూచించిన క్రమంలో హెచ్ఎల్‌సీకు 18.396 టీఎంసీల నీటిని కేటాయించిన విషయం తెలిసిందే.



మోపిడి లింక్ ఛానల్ నుండి ఎంపీఆర్‌కు నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

## మంత్రి మాటలతో ఆడబిడ్డ నిధి హామీ బోగస్ అని స్పష్టమైంది..!

### -మభ్య పెట్టడానికి ఎన్నికల్లో అలవిగాని హామీలిచ్చి మోసం చేశారు

### -విలేఖరుల సమావేశంలో మండిపడ్డ వైఎస్సార్‌సీపీ మహిళా నాయకులు



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నాయకులు

ఉరవకొండ, జూలై 23 ప్రభాతవార్త

ఆడబిడ్డ నిధి పథకం అమలుచేసి 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసుగల మహిళలకు నెలకు 1,500 రూపాయలు అందించాలంటే ఆంధ్రప్రదేశ్‌ను అమ్మేయాల్సిందేనని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాటలతో ఆ పథకం హామీ ఒక బోగస్ అని ఓట్ల కోసమే నాడు ఆ పథకాన్ని ప్రకటించారని మహిళలకు స్పష్టమైందని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నాయకులు మండిపడ్డారు. పట్టణంలోని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్, మహిళా విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోయ సుశీలమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు ఏ.సి.పార్వతమ్మ, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, వార్డు సభ్యురాలు, మహిళావిభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు గురికాలఓబుళమ్మ మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మోసపూరిత హామీలిచ్చి నమ్మించి మోసంచేయడం కొత్తేమీకాదని మరోమారు మహిళలకు తెలిసిపోయిందన్నారు. 2014లో అధికారంలోకి రావడానికి డ్వాక్రా రుణాలన్నీ మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి కూడా ఇలానే చేశారని గుర్తు చేశారు. మహిళలకిచ్చిన హామీఅమలుచేయాలంటేనే రాష్ట్రాన్ని అమ్మేయాల్సి వస్తుందన్నపుడు ముందుచూపులేకుండా ఇన్నిహామీలు ఎలా గుప్పించారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో కేవలం అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పార్టీలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందాయన్నారు. సూపర్-6 పేరుతో ఇచ్చిన హామీల అమలుకే కూటమి ప్రభుత్వం నేడు ఆపసోపాలు పడుతోందని ఎద్దేవా చేశారు. వ్యవసాయ పనులు ప్రారంభమై 2 నెలలు కావస్తున్నా అన్నదాత సుఖీభవ కింద సాయం రైతుల ఖాతాల్లో జమ చేయలేని అసమర్థ ప్రభుత్వమిదని విమర్శించారు. ఒక మహిళ, మాజీ మంత్రి ఆర్.కె.రోజాపై పచ్చనాయకులు కొందరుఇష్టారాజ్యాంగా మాట్లాడటం, అసభ్య చిత్రాలను ట్రోల్ చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టు రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే జరిగిందని సబంధంలేని కేసుల్లో వైఎస్సార్‌సీపీ నాయకులను ఇరికించి ఇబ్బందులకు గురి చేయడమే చంద్రబాబు ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలకు సుపరిపాలన అందించమంటే అరాచక పాలన సాగిస్తున్నారని వారు ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు.

## పి 4 సర్వేపై అవగాహన సదస్సు

బ్రహ్మ సముద్రం జులై 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని కన్నేపల్లి గ్రామ సచివాలయం ఆవరణము నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి జి.యోగేష్ గారి ఆధ్వర్యంలో "పి4( పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టిసిపేట్) గ్రామసభ" నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభ యందు పి4 సర్వేలోని బంగారు కుటుంబాలలో ఎవరు అర్హులు ఎవరు అర్హులు కాదో గ్రామసభ యందు నిర్ధారించడం జరిగింది. అలాగే పి4 యొక్క ప్రయోజనాలను గ్రామసభ యందు వివరించడం జరిగింది. ఈ గ్రామ సభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రంగనాయకులు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రసాద్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తరపున మల్లేష్ , ఎంపీటీసీ తరపున బాదపల్లి నాయకులు సిరియన్న , గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## గుమ్మఘట్ట మండలం పాస్టర్స్ నూతన కమిటీ అధ్యక్షులుగా బీటిపి సవరప్ప ఉప దక్షులుగా కలుగోడు మనోహర్

గుమ్మఘట్ట జూలై 23 ప్రభాత వార్త

దేవుని దయలో ఈరోజు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దైవజనులు రెడ్డివారి నెహెమ్య నాగరాజు మరియు కమిటీ ప్రోత్సహంతో గుమ్మఘట్ట మండల కేంద్రంలో స్థానిక చర్చి నందు మండల పాస్టర్స్ నూతన కమిటీ అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అయినది జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ ఈసి మెంబర్ దైవజనులు లాబన్ సుధాకర్ పాల్గొని నూతన కమిటీని అభినందించడం జరిగింది గౌరవాధ్యక్షులు బి టి పి ప్రకాష్ ఉపాధ్యక్షులు బేలోడు మోషే అధ్యక్షులు బీటిపి సవరప్ప ఉపాధ్యక్షులు కలుగోడు మనోహర్ సెక్రెటరీ జయ రాములు జాయింట్ సెక్రెటరీ బీటీపీ ప్రభాకర్ ట్రెజరర్ గోనబావి ప్రసాద్ జాయింట్ ట్రెజరర్ యాకోబు ఈ సి మెంబర్స్ రాజు రామంజి కమిటీ సభ్యులను ఎన్నుకోవడం అయినది పట్టుదల కలిగి సమాజంలో మేలు చేయుటలో దేవుడు చూపిన మార్గంలో సాగాలని గౌరవ అధ్యక్షులు ప్రకాష్ తెలిపారు తాలూకా అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ ఐక్యంగా అభివృద్ధి బాటలో సాగాలని తెలియజేశారు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం హరి కృష్ణ మాట్లాడుతూ ఇబ్బందుల్లో ఉన్న వారిని పరామర్శించి సమాజం శ్రేయస్సు కొరకు సంఘాలలో ఐక్యత కొరకు అందరు మంచి మనసుతో పయనించాలని వివరించారు ఈ సందర్భంగా నూతనముగా ఎన్నుకోబడిన కమిటీని వచ్చిన సేవకులు అందరూ సన్మానించడం అయినది మండల నూతన కమిటీ పాస్టర్స్ అందరూ ఇప్పటినుండి మాకు అప్పగించిన బాధ్యతలను భవిష్యత్ కాలంలో మరింత ఉత్సాహంగా పనిచేస్తూ ఆదర్శవంతులుగా ముందుకు సాగుతామని తెలియజేశారు తదనంతరం గుమ్మగట్ట మండలం గౌరవనీయులు సబ్ ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్యని మర్యాదపూర్వకంగా కలిసి పాస్టర్స్ అందరూ సన్మానంతో సత్కరించడం జరిగింది. స్వేచ్ఛా యుత వాతావరణ కల్పించాలని మండల తహసిల్దార్ రజాక్ వలిని నూతన కమిటీ పరిచయమై శాలువాతో సత్కరించి క్రైస్తవులకు అన్ని గ్రామాలలో సమాధులు తోట స్థలములు మరియు నిర్మాణములను మంజూరు చేయాలని చర్చిలకు పొజిషన్ సర్టిఫికెట్స్ మంజూరు చేయాలని క్రైస్తవ కమ్యూనిటీ భవనం ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయాలని మరియు క్రైస్తవ సమాజానికి పాస్టర్లకు ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో తాలూకా వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఏసన్నసెక్రెటరీ సతీష్ డానియల్ ట్రెజరరీ జాన్ పాల్ జాయింట్ సెక్రెటరీ జాన్సన్ జాయింట్ ట్రెజరరీ లక్ష్మన్న మీడియా కోఆర్డినేటర్ ఇసాక్ మరియు అనేకులు నూతన కమిటీలో పాల్గొన్నారు.

## కంచిసముద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

లేపాక్షి, జూలై 23 ప్రభాతవార్త



రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయాధికారులు

మండలంలోని కంచిసముద్రం గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి శ్రీలత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు జి.కృష్ణయ్య మాట్లాడుతూ రైతులు ఆధునిక పద్ధతులను ఉపయోగించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఆధునిక పద్ధతులతోనే అధిక దిగుబడులు సాధ్యమని రైతులకు సూచించారు. విత్తనశుద్ధి వల్ల పలు లాభాలు వున్నాయన్నారు. మట్టి నమూనాల ఆధారంగా ఎరువులను వాడాలన్నారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది సూచనలను ప్రతి రైతు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు గంగలక్ష్మమ్మ, ఏఇఒ అమరేష్‌రెడ్డి, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, విహెచ్ఎ సుమియాభాను, ఆర్ఎస్‌కె సిబ్బంది, నాయకుల, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మహిళలు, ఆడపిల్లల భద్రత ప్రధాన లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి...** మీడియాతో మాట్లాడుతూ.. మహిళల రక్షణ, భద్రత, సాధికారతపై క్షేత్రస్థాయిలో అన్ని జిల్లాల్లో మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా తిరిగి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమ, అభివృద్ధి, భద్రత కొరకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. సినిమాల ప్రభావం కూడా నేటి యువతపై అమ్మాయిలపై ఎంతగానో ఉందని ఆ ప్రభావాన్ని దూరం చేయాలని సంకల్పంతో ఇలాంటి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరి ముఖ్యంగా ఫేస్ బుక్, ట్విట్టర్ సోషల్ మీడియా వేదికగా పరిచయాల ద్వారా పలువురు మోసపో తున్నందున అలాంటి మహిళలు అప్రమత్తంగా ఉండాలని వారిని చైతన్య పరిచే విధంగా మహిళా చట్టాల పై విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో బాల్యవివాహాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టేలా ఆదేశించినట్లు తెలిపారు. అలాగే పలు అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అమ్మాయిలు విద్యపై దృష్టి పెట్టాలని, పెద్దల సూచనలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకొని తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకోవద్దని సూచించారు. గృహ హింస అనేది ఒక సామాజిక రుగ్మత అని అన్నారు. చదువుకున్న వారు కూడా గృహ హింసకు పాల్పడడం దురదృష్టకరం విచారకరమైన అంశమని అన్నారు. దీనిపై వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి చట్ట నిబంధనల మేరకు చర్యలు పటిష్టంగా చేపడతామన్నారు. ఉద్యోగులు పని చేస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ ప్రాంతాల్లో,పాఠశాల, కళాశాలలలో అంతర్గత సెక్సువల్ హెరాస్మెంట్ ప్రివెన్షన్ కమిటీలు ఏర్పాటు కావాలని,సదరు అంశాలపై సంబంధిత అధికారులు వారికి అవగాహన కల్పించాలని సూచించారు. అమ్మాయిలు, మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా ముందుగా నిరోధించేందుకు మహిళా కమిషన్ ద్వారా ప్రభుత్వ సహకారంతో పలు కార్యక్రమాలతో పాటు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శక్తి యాప్‌ను ప్రతి అమ్మాయి, మహిళ వారి మొబైల్ నందు తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోవాలని, ఆపద సమయంలో శక్తి యాప్ మహిళలకు గొప్ప ఆపన్న హస్తంగా సహకరిస్తుందని తెలిపారు. సమాజంలో ఆడ, మగ అనే తేడా లేకుండా పరస్పరం గౌరవించుకోవాలని తెలిపారు. జీవించే హక్కు ఆడ మగ వారికి ఇద్దరికీ సమానంగా ఉంటుందని భావించాలన్నారు. అనంతరం పలువురు మహిళల నుండి వివిధ సమస్యలతో కూడిన అర్జీలను మహిళాకమిషన్ చైర్‌పర్సన్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నాగమణి, డిఎంహెచ్ఓ డా.ఈ.బి.దేవి, మాజీ నగర మేయర్ స్వరూప, దిశా పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారి వనజాక్షి, సిడిపివోలు శ్రీదేవి, అనురాధ, భారతి, డివిసి ఉమా, నర్మద, మానవ హక్కుల సంఘం ప్రతినిధి మధుసూదన్ శర్మ, తాసిల్దార్ హరిప్రసాద్, పలువురు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లును ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత



లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**మొదటిపేజీ తరువాయి...** మహిళ సంఘ సభ్యులకు పంపిణీ చేశారు. పేదల ఆరోగ్యం విషయంలో కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టడానికికైనా సిద్దంగా ఉందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. అలాగే వ్యవసాయాధికారులతో కలిసి రైతులకు కందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ త్వరలోనే కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేలు ఆర్థిక సహాయం అందుతాయన్నారు. ఆగష్టు 15వ తేది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులల్లో ఉచిత ప్రయాణంను కూటమి ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ఆత్మకూరు మండలంలో గతంలో ఎప్పుడు జరగని విధంగా తెదేపా పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మండలంలో 12 కోట్లు రూపాయలతో రోడ్లు నిర్మించామని, ఉపాధి హామీ కింద 19,02 కోట్లును విడదల చేశామని, కొత్తగా 8 కోట్లుతో రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మిస్తున్నమన్నారు. 4.92 లక్షలతో 97 గోకులం షెడ్లును నిర్మించామని, 3.67 కోట్లు రూపాలయలతో సబ్సిడీతో 486 మంది రైతులకు డ్రిప్పు, స్ప్రింకర్లు అందజేశామని వివరించారు. వీటితో పాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గత ఐదేళ్లలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సొంత మండలాన్ని కూడా అభివృద్ధి చేయలేకపోయాడని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులకు రేషన్‌కార్డులు, పింఛన్లును తొలగించి సంక్షేమ పథకాలు అందకుండా చేశాడని మండిపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లుతో పాటు ఇంటి పట్టాలను కూడా అందిస్తామన్నారు. ఎమ్మెల్యేకు పూలమాలలు, బొకేల స్థానంలో కార్యకర్తలు, నాయకులు అందజేసిన నోటు పుస్తకాలును కస్తూరి భా పాఠశాల విద్యార్థులకు ఆనోట్ పుస్తకాలును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మినాయక్, ఎంపిడిఓ విజయలక్ష్మి, తెదేపా మండల ఇన్‌ఛార్జ్ ధర్మవరపు బాలాజీ, గొరిదిండ్ల అనీల్‌చౌదరి, పి.యాలేరు సింగల్‌విండో అధ్యక్షులు కృష్ణమోహన్ చౌదరి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణస్వామి, మండల ఉపాధ్యక్షులు నరసింహ చౌదరి, మాజీ జడ్‌పిటిసి కుళ్లాయప్ప, మాజీ యంపిపి మాక్రెక్క, ముట్టాల యంపిటిసి పారజాతమ్మ, మండల నాయకులు పిల్లల వేణుగోపాల్, అక్కులప్ప, రామదాసు, బాబా, సూరి, దుబ్బ రవింద్రరెడ్డి, కందుల ఓబుళపతి, అద్దెప్ప, చిట్టెమ్మ, పెద్ద లక్ష్మిదేవి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూజ నిర్వహించి జల హారతి ఇచ్చిన ఎమ్మెల్యే కాలువ



జల హారతివిస్తున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

కనేకల్లు జూలై 23 ప్రభాతవార్త

తుంగభద్ర హెచ్చెల్సీ జలాలు కణేకల్ చెరువుకు చేరుకున్న సందర్భంగా చెరువుకు పూజ చేసి జలహారతి వ నిర్వహించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కణేకల్ మండలంలో హెచ్ఎల్సి కింద ఎక్కువ విస్తీర్ణంలో ఆయకట్టు సాగుతోంది. ఈ ఏడాది రైతులందరూ సక్రమంగా పంటలు పండించుకోవాలని, దానికి అనుగుణంగా నీటిసరఫరాకు అధికారులు తగినఏర్పాటు చేయాలని ఆదేశించానని. చివరి ఆయకట్టు వరకు సక్రమంగా నీరందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. రైతులకు దశాబ్దాల కాలంగా సేవలందిస్తున్న తుంగభద్ర ఎగువ కాలువ పరిస్థితి నానాటికి తీసికట్టుగా మారిందిని. రైతు కష్టాలు ప్రభుత్వంతో వివరించి అత్యవసర మరమ్మతు పనుల కోసం రూ.35 కోట్లతో కాలువలైనింగ్, బ్రిడ్జిలు, యు.టి.ల నిర్మాణాలు పూర్తి చేయగలిగామనన్నారు. ఒక పాలేరులాగా రైతుల ఇంట్లో వాళ్లకు అందుబాటులో ఉంటానని, వాళ్ళ కష్టాల్లో, సంతోషాల్లో తోడుగా నిలుస్తానని తెలియజేశారు. రైతుకు ఏ కష్టం రాకుండా చూసుకొనే బాధ్యత తనదేనానీ రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో హెచెల్సి ఆయకట్టు రైతులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ క్లస్టర్ ఇంచార్జ్ అనంతరాజులు చాంద్ భాష ఆదర్శ బ్యాంక్ అధ్యక్షులు కందూరు చంద్రశేఖర్ గుప్తా కన్వీనర్ లాలెప్ప సుదర్శన్ గోపాలపురం ఆది బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# అనుబంధ విభాగాల అధ్యక్షులతో సమీక్ష సమావేశం

## పార్టీ బలోపేతమే లక్ష్యం

శింగనమల, జులై 23 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం, తాడేపల్లిలో పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షుడు ఆలూరు సాంబ శివారెడ్డి ఆధ్వర్యంలో అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ల తో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి గారు అనుబంధ విభాగాల ప్రాధాన్యత, కమిటీల నిర్మాణం వంటి కీలక అంశాలపై పలు సూచనలు చేశారు.

**కమిటీల నిర్మాణమే బలమైన పార్టీకి పునాది : సజ్జల రామకృష్ణారెడ్డి**




మాట్లాడుతున్న రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

అనుబంధ విభాగాలన్నీ ప్రత్యేక దృష్టితో ముందుకెళ్లాలని, ఆర్గనైజేషన్ స్ట్రక్చర్‌పై సీరియస్‌గా దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. కమిటీల నియామకాలు పకడ్బందీగా జరగాలని, ఎక్కడా పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అనుబంధ విభాగాలు బలంగా ఉన్నప్పుడే ఎన్నికల్లో ధీటుగా నిలబడతామని, రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పదాతి దళం సమర్థవంతంగా పనిచేయాలన్నారు. కొన్ని విభాగాలు మరింత ఫోకస్‌తో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర కార్యవర్గం బలంగా ఉంటేనే ప్రజల్లో పార్టీ ఇమేజ్ బలంగా వెళ్లగలదని తెలిపారు. ఎన్నికల్లో అభ్యర్థుల విజయం కోసం కమిటీల ఏర్పాటు కీలకమని పేర్కొన్నారు. కమిటీలన్నీ పూర్తయితే 14 లక్షల నుండి 18 లక్షల మంది కార్యకర్తల బలగం సిద్ధమవుతుందన్నారు. పదవులు అలంకారప్రాయంగా కాకుండా పార్టీ బలోపేతానికి ఉపయోగపడేలా ఉండాలని, బాధ్యతలు పొందిన వారు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. కమిటీలను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని, క్రియాశీలకంగా పనిచేయగలవారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మరోసారి మన నాయకుడు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడం మనందరి లక్ష్యంగా ఉండాలిఖిఖి అని ఆయన వ్యాఖ్యానించారు.

**అనుబంధ విభాగాల సమన్వయంతో పార్టీని బలోపేతం చేద్దాం : ఆలూరు సాంబశివారెడ్డి**




మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

అనుబంధ విభాగాలకు సంబంధించి అందరం కలిసి పనిచేయాలని, పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. తాను అందరితో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లనున్నానని, పార్టీకి ప్రస్తుతం 30 అనుబంధ విభాగాలు ఉన్నాయని, ఇవన్నీ స్థానిక సమస్యలపై స్పందించాల న్నారు. ప్రజల తరఫున నిలబడే కార్యక్రమాలను రూపొందించుకోవాలని, అవి మీడియా, సోషల్



కార్యక్రమానికి హాజరైన వైఎస్ఆర్‌సిపి నేతలు

మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. నెలకు ఒక కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయి లేదా జిల్లా స్థాయిలో ఏ విధంగా చేయాలన్న దానిపై అందరూ చర్చించి ముందుకు వెళ్లాలని తెలిపారు. కమిటీల నియామకంపై ప్రధానంగా దృష్టి పెట్టాలని, వీలైనంత త్వరగా నియామక ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. ఈ నెలాఖరులోపు జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులను ఖరారు చేయాలని, ఆగస్టు నెలాఖరులోపు గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలంటే మనమంతా గట్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల తలరాతలు మారాలంటే, వారికి మంచి భవిష్యత్తు అందాలంటే జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయడం అవసరంఖిఖి అని స్పష్టంగా తెలిపారు.

# కూటమి పాలనలోనే మద్యం కుంభకోణం

- కక్ష సాదించేందుకే మిథున్ రెడ్డి అరెస్ట్
- వైసీపీ మైనార్టీ నేతల విమర్శ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ నేతలు

అనంతపురం సిటీ జులై 23 ప్రభాతవార్త

కూటమి పాలనలో ఆ పార్టీ నేతలే మద్యం షాప్ లు నడుపుతూ,24 గం. లు మద్యం అమ్మకాలు చేస్తూ,ఎంఆర్ పి కంటే అధిక ధరలకు అమ్ముతూ,విచ్చలవిడిగా బెల్ట్ షాప్ ల పేరిట దోచుకుంటు స్కామ్ లకు పాల్పడుతున్నారని మైనార్టీ నేతలు ఆరోపించారు.జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ ,రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాగజ్ ఘర్ రిజ్వాన్,మహిళా నాయకురాలు కుమార్ తాజ్ లతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి తిలోదకాలు ఇచ్చి కూటమి నేతలు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైసీపీ శ్రేణులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు రెడ్ బుక్ లో పేర్లు రాసుకుని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దగ్గరగా ఉన్న వారిపై అక్రమ కేసులు పెడుతూ వేధిస్తున్నారని విమర్శించారు.ఎలాంటి అవినీతి మచ్చలేని 3 సార్లు ఎంపీగా వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ గా కొనసాగుతున్న మిథున్ రెడ్డిపై ఆధారాలు లేకున్నా అక్రమ కేసు పెట్టారన్నారు.లిక్కర్ స్కామ్ పేరిట అనేక మంది నాయకులపై కేసులు పెడుతున్నారని,వాస్తవానికి నాడు వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందా నేడు కూటమి ప్రభుత్వంలో లిక్కర్ స్కామ్ జరుగుతోందా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆధీనంలోనే మద్యం షాప్ లు నిర్వహించారని అలాంటప్పుడు స్కామ్ కు ఆస్కారం ఎక్కడ ఉందన్నారు.ఎంపీ మిథున్ రెడ్డిని ఇబ్బంది పెట్టాలనే కేసు పెట్టారని,జైలులో సౌకర్యాలు కల్పించాలని హైకోర్టు ఆదేశించినా అమలు చేయడం లేదని విమర్శించారు.దేశంలో ఏ రాజకీయ నాయకుడు చెప్పని విధంగా నాణ్యమైన మద్యం ఇస్తామంటూ హామీ ఇచ్చి రూ.99కే నాసిరకం మద్యం తెచ్చిన ఘనత చంద్రబాబునాయుడు కు మాత్రమే దక్కిందని విమర్శించారు. కూటమి నేతలు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వైసీపీ శ్రేణులు బయపడరని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంటే నడుస్తారని ఆయన స్పష్టం చేశారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ వైసీపీ ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కూటమి ప్రభుత్వం ఆడుతున్న నటకమే ఈ అక్రమ అరెస్టులు అని విమర్శించారు.లేని మద్యం కుంభకోణం కట్టుకథ అల్లి అందరినీ అరెస్ట్ చేసుకుంటూ పోతున్నారన్నారు.ఎల్లో మీడియా చంద్రబాబు దర్శకత్వంలో జరుగుతున్న అరెస్ట్ లేనని విమర్శించారు.రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాగజ్ ఘర్ రిజ్వాన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులు ఎత్తేసే పరిస్థితి ఏర్పడటంతో డైవర్సన్ పాలిటిక్స్ లో భాగంగానే అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏకెఎస్ ఫయాజ్,కార్పొరేటర్లు రహంతుల్లా, ఇషాక్,అభూ సాలెహ,కో అప్సన్ సభ్యులు షంషుద్దీన్ ,ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్రపాడు హుస్సేన్ పీరా,నాయకులు ఏ1రఫీ,దాదా ఖలీందర్ ,గుల్జార్ పేట దాదు,జావిద్,రియాజ్ ,మహబూబ్ బాషా ,ఆదామ్,అబ్బాస్,నిజాం, ఆసిఫ్, హుస్సేన్ పీరా,తబ్రేజ్, ఖాదర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్



ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు గురించి రోగి సహాయకులతో ఆరా తీస్తున్న మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ

అనంతపురం వైద్యం జూలై 23,ప్రభాతవార్త

అనంతపురం ప్రధాన కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న పలు విభాగాలను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ బుధవారం మధ్యాహ్నం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు వార్డులను సందర్శించి బాధిత రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే మెటర్నటీ వార్డ్, సఖి వన్ స్టాప్ కేంద్రాలను తనిఖీ చేసి వారి పనితీరు గురించి వైద్య అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని ప్రజల ఆరోగ్యం సంక్షేమమేప్రధానంగా డాక్టర్లు ఇతర వైద్య ఉద్యోగ, సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఆసుపత్రిలో లైంగిక వేధింపుల నివారణ కమిటీ పనితీరుపై జిల్లా కలెక్టర్ కుఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఆత్మరామ్ కి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఏవో మల్లికార్జున రెడ్డి, పలువురు వైద్యులు, జిల్లా సి డబ్ల్యు సి చైర్మన్ మేడా రామలక్ష్మి, డాక్టర్ శంషాద్ బేగం, ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పల్లెపై అసత్య ఆరోపణలు మానుకో

- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసనాయక్

అనంతపురం కలెక్టరేట్, జులై 23 ప్రభాతవార్త



మాట్లాడుతున్న శ్రీనివాస్‌నాయక్

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిపై ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణ యాదవ్ చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసనాయక్ అన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని ఒక ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలం విద్యావేత్తగా పనిచేసే అజాతశత్రువుగా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న పల్లె రఘునాథరెడ్డిపై లేనిపోని అభాండాలు వేయడం సమంజసం కాదని ముదిగుబ్బ ప్రాంతంలో బాలాజీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పేరుతో భూమి క్రయవిక్రయాలు జరిగాయే తప్ప ఆదినారాయణయాదవ్‌కు చెందిన భూమిని పల్లె ఆక్రమించారనే ఆరోపణలో నిజం లేదన్నారు. ఆలమూరు ప్రాంతంలో అగ్రికల్చర్ కాలేజీ స్థాపన కోసం రెవెన్యూ రికార్డుల పరిశీలన చేసి భూమి యజమానుల నుండి కొనుగోలు చేశారని గుర్తుచేశారు. పల్లె రఘునాథరెడ్డి పేరు మీద ఒక సెంటు భూమి కూడా రిజిస్టర్ కాలేదని అలాంటి వ్యక్తి మీద అసత్య ఆరోపణలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. గ్లోబల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డైరెక్టర్‌గా వున్న ఆదినారాయణయాదవ్ ఇతర డైరెక్టర్లకు తెలియకుండా భూమిని తన బంధువుల పేరుతో రిజిస్టర్ చేసుకున్న ఉదంతాన్ని ప్రశ్నించినందకే పల్లె రఘునాథరెడ్డిపై అబాండాలు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు చిక్కిలు వచ్చేశాయ్




అనంతపురం ఏఎస్ డబ్ల్యూఓ పాయింట్‌లో చిక్కిలు

అనంతపురం న్యూటౌన్, జూలై 23 ప్రభాతవార్త

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు ఒకటిన్నర నెల గడుస్తున్నప్పటికీ నేటికీ ఎస్సీ హాస్టల్స్, ఎస్టీ హాస్టల్స్ విద్యార్థులకు చిక్కిలు పంపిణీ చేయకపోవడంపై ఈనెల 23న వార్త దినపత్రికలో విద్యార్థులకు చిక్కిలు లేవ్...! అన్న శీర్షికతో కథనం ప్రచురితం అయింది. ఈ కథనానికి ఆయా శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. అందులో భాగంగా బుధవారము సోషల్ వెల్ఫేర్ కు సంబంధించిన అనంతపురం ఏఎస్ డబ్ల్యూఓ, గుత్తి ఏఎస్ డబ్ల్యూఓ పాయింట్ కు చిక్కిలు బాక్సుల్లో వచ్చాయి. గురువారం మిగిలిన డివిజన్లకు కూడా సరఫరా కానున్నాయి. డివిజన్ కేంద్రాల నుండి హాస్టల్స్ కు సరఫరా చేసి ప్రతిరోజు విద్యార్థులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని సోషల్ వెల్ఫేర్ ఇన్ ఛార్జ్ డిడి కుష్బూ కొఠారి తెలిపారు. అదేవిధంగా ఎస్టీ హాస్టల్స్ కు సంబంధించి చిక్కిలు ఒకటి రెండు రోజుల్లో జిల్లా కేంద్రానికి వస్తాయని, వచ్చిన వెంటనే హాస్టల్స్ కు సరఫరా ప్రతిరోజు విద్యార్థులకు అందజేసేలా చర్యలు తీసుకుంటామని డీటీడబ్ల్యూఓ శ్రీనివాసరావు తెలిపారు.

# జర్మనీలో ఉద్యోగ అవకాశాలకై శిక్షణ

అనంతపురం న్యూటౌన్, జూలై 23 ప్రభాతవార్త

నర్సింగ్ కోర్సులు చేసి, ఆ రంగంలో ప్రావీణ్యం పొందిన వారికి జర్మనీ వంటి దేశాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఇందుకోసం వివిధ సంస్థలు ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి శిక్షణను కల్పించి, ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికార అధికారి ఖుష్బు కొఠారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ విషయం దృష్టిలో ఉంచుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు 3 కేంద్రాలలో (ఒక్కో కేంద్రం ద్వారా 50 మంది మహిళల చొప్పున (25 షెడ్యూల్డ్ కులాల వారు+25షెడ్యూల్డ్ తెగల కులములవారు) మొత్తం 150 మందికి జర్మన్ లాంగ్వేజ్‌లో 8 నుంచి 10 మాసములపాటు (బిఎస్సీ.,/జిఎన్ఎం) నర్సింగ్‌లో డిగ్రీ పట్టా పొందిన షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల మహిళా యువతకు ఉచిత వసతితో కూడిన శిక్షణ కార్యక్రమంను కల్పించే విధంగా నూతన ప్రతిపాదనలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఎపిఎస్ఎస్‌డిసి) సహకారంతో సాంఘీక సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖతో ఒప్పందం కుదుర్చుకొని, విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి ప్రధాన కేంద్రంగా శిక్షణా కార్యక్రమంను ఏర్పాటు చేయుటకు చర్యలు గైకొనబడినవని తెలిపారు. ఇతర వివరాలకు 9963296433లో సంప్రదించాలని జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికార అధికారి ఖుష్బు కొఠారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం

అనంతపురం వైద్యం జులై 23 ప్రబాతవార్త

అనంతపురం నగరంలోని సహకార శాఖ అధికారి కార్యాలయంలో బుధవారం సాయంత్రం సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సహకార శాఖ అధికారి అరుణ కుమారి అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘాల తనిఖీ అధికారి, మరియు విభాగ సహకార అధికారి కార్యాలయం అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు మునికృష్ణారెడ్డి, శివమ్మ, బాలగంగాధర్, శ్రీనివాసులు, రవి మరియు తదితరులు హాజరయ్యారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.అల్తాఫ్ మరియు ఉపాధ్యక్షులు సుబ్బారాయుడు సమాచార హక్కు చట్టం గురించి సవివరంగా వివరించడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను కూడా అధికారులు సరిగా అమలు చేయడం లేదని, ప్రజలు దీనిపై స్పందించాలని వివరించడం జరిగింది. సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించిన తర్వాత అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పడం జరిగింది. అవగాహన కార్యక్రమాన్ని చక్కగా వివరించారని జిల్లా సహకార శాఖ అధికారి ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ప్రతినిధులను సన్మానించారు.

# గ్రంథాలయాల్లో వేధిస్తున్న సిబ్బంది కొరత...!

- 166 పోస్టులలో 66 పోస్టులు ఖాళీ
- ఉన్న వంద మంది ఉద్యోగులపై పెరిగిన పనిభారం
- తెలిసినా పట్టించుకోని రాష్ట్ర ఉన్నతాధికారులు




జిల్లా కేంద్ర గ్రంథాలయం

అనంతపురం న్యూటౌన్, జూలై 23 ప్రభాతవార్త

జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి గ్రంథాలయాలు చాలా ఉపయోపడుతున్నాయి. అలాంటి గ్రంథాలయాల్లో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తుంది. ఖాళీలను భర్తీ చేయాలని జిల్లా సెక్రెటరీ పలు మార్లు రాష్ట్ర కార్యాలయానికి లెటర్లు పంపించినప్పటికీ అక్కడ నుండి స్పందన రాకపోవడం గమనార్హం. దీంతో ఉన్న ఉద్యోగులపైనే పనిభారం పెరిగింది. పాఠకులు కూడా పూర్తి సేవలను పొందలేని పరిస్థితి ఏర్పడింది.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో జిల్లా గ్రంథాలయం-1, శాఖా గ్రంథాలయాలు-3, గ్రేడ్-2 ఎనిమిది, గ్రేడ్-3 58, గ్రామ గ్రంథాలయాలు-8, బుక్ డిపాజిట్ సెంటర్స్ 81 ఉన్నాయి. గ్రేడ్-1 లైబ్రేరియన్ నాలుగు పోస్టులలో రెండు ఖాళీ, గ్రేడ్-2 లైబ్రేరియన్ ఎనిమిది పోస్టులకు రెండు ఖాళీ, గ్రేడ్-3 లైబ్రేరియన్ 50 పోస్టులలో 13 ఖాళీ, ఉన్న ఒక సీనియర్ అసిస్టెంట్ శివశంకర్ తాజాగా అనారోగ్యంతో చనిపోయారు. అంతకముందే వీఆర్‌కు దరఖాస్తు చేసుకోవడంతో ఆ పోస్టు కూడా ఖాళీగా వుంది. అలాగే రెండు జూనియర్ అసిస్టెంట్ పోస్టులలో ఒకటి ఖాళీగా వుంది. 18 రికార్డు అసిస్టెంట్ పోస్టులలో ఆరు ఖాళీగా ఉన్నాయి. 30 అటెండర్ పోస్టులలో 21 ఖాళీగా ఉన్నాయి. 15 ఎన్.డబ్ల్యూ.సి.ఎస్ పోస్టులలో 12 ఖాళీగా ఉన్నాయి. పది గ్రామ లైబ్రేరియన్ పోస్టులలో రెండు ఖాళీగా ఉన్నాయి. మొత్తం 139 పోస్టులలో 80 పోస్టులు భర్తీ అయ్యాయి. మిగిలిన 59 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే 27 ఔట్‌సోర్సింగ్ పోస్టులు మంజూరు కాగా..అందులో 15 ఔట్‌సోర్సింగ్ లైబ్రేరియర్ పోస్టులలో ఐదు ఖాళీ, పది గ్రంథాలయ హెల్పర్ పోస్టులలో ఒకటి ఖాళీగా ఉండటంతో మొత్తం ఆరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 139 రెగ్యులర్ పోస్టులు మంజూరు కాగా...అందులో 79 మంది ఉద్యోగులున్నారు. మిగిలిన 60 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 27 ఔట్‌సోర్సింగ్ పోస్టులలో 21 మంది ఉద్యోగులున్నారు. మిగిలిన ఆరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇలా మొత్తం 166 పోస్టులలో 66 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని గతంలో పనిచేసిన సెక్రెటరీలతో పాటు ప్రస్తుత సెక్రెటరీ కూడా పలు మార్లు రాష్ట్ర కార్యాలయానికి లెటర్లు రాయడం జరిగింది. కానీ అక్కడ నుండి ఎలాంటి స్పందనరాకపోవడంతో ఉన్న ఉద్యోగులపై తీవ్ర పనిభారం పెరిగింది. అంతే కాకుండా గ్రంథాలయాల సేవలను పాఠకులు కూడా పూర్తి స్థాయిలో అందుకోలేకపోతున్నారు.ఈ పరిస్థితి ఒక ఉమ్మడి అనంతపురం జిల్లాలో కాదు రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. కనీసం ఇప్పటికైనా రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి గ్రంథాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పలువురు గ్రంథాలయ ఉద్యోగులతో పాటు పాఠకులు కూడా కోరుతున్నారు. అయితే దీనిపై రాష్ట్ర ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

**66 పోస్టులు ఖాళీగా ఉన్నాయి**

**జిల్లా గ్రంథాలయ సెక్రెటరీ పి.రమ**



ఉమ్మడి అనంతపురం జిల్లాలో 139 రెగ్యులర్ పోస్టులు, 27 ఔట్‌సోర్సింగ్ పోస్టులు మంజూరయ్యాయి. అందులో 60 రెగ్యులర్ పోస్టులు, ఆరు ఔట్‌సోర్సింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖాళీలు భర్తీ చేయాలని రాష్ట్ర కార్యాలయానికి పలు మార్లు లెటర్లు పంపించాము. త్వరలోనే ఖాళీ పోస్టులను భర్తీ చేస్తాం.

# యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు




పొలం పిలుస్తోంది కార్యక్రమం పై గ్రామ సభ

బుక్కరాయసముద్రం జూలై 23 ప్రభాతవార్త

వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాదించవచ్చునని ఆత్మ ప్రాజెక్ట డైరెక్టర్ పద్మలత అన్నారు.బుదవారం బుక్క రాయసముద్రం మండల పరిదిలోని సంజీవపురం, బొమ్మలాటపల్లి గ్రామాల్లో పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో వారు మాట్లడుతూ రైతులు ఖరీఫ పంటలైన వేరుశనగ,వరి, మొక్క జొన్న, కంది,ఆముదం మొదలైన పంటలలో రైతులు మేలైన యాజమాన్య పద్ధ తులు పాటిస్తే అధిక దిగుబడు సాదించవచ్చును.మొదటగా రైతుల భూసార పరీక్షలు అనుసరించి ఎరువులు వాడాలన్నారు.అదేవిదంగా మేలైన అధిక దిగుడ నిచ్చే నూతన వంగడాలను సాగుచేయవలెనని తెలిపారు.వేరుశనగలో కే6 రకము కె 18 12 వశిష్ట టీసిజిఎస్ 1694 మొదలగు వంగడాలను విత్తి అధికధిగు బడులను పొందవలెన్నారు. వరిలో బిపిటి 5204 బిపిటి 3291 మొదలగు రకములను ఖరీఫ్‌లో నాటవలెను.అంతర్ పంటగా కంది,ఆముదం, అలసంద మొదలగు పంటలను వేసుకోవాలన్నారు.మొక్కజొన్న పంటకు మద్దతు ధరకు మార్కెట్లో ధర ఉన్నందునవలన రైతులు మేలైన విత్తనాలను సాగుచేసి అధిక దిగుబడులను సాదించాలన్నారు.అనంతరం వెంకట్రామిరెడ్డి పొలంలో సాగుచేసిన ఆపిల్ పంటను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాఆధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఉద్యాన సహాయ కులు నవ్య, కావ్య ఆలేఖ్య,గ్రామ సర్పంచు సుధాకర్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, వెంకటరెడ్డి, తదితిరులు పాల్గొన్నారు.

# పదేళ్ల సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు

- ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో నూతన కాలువ నిర్మాణం




పనులు చేస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, జూలై 23 ప్రభాతవార్త

నగరంలోని 20వ డివిజన్‌లో పదేళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. డివిజన్‌లోని పెద్దమ్మ గుడి బోయవీధిలో గత కొన్నేళ్లుగా డ్రైనేజీ, రోడ్డు సమస్య వుంది. చిన్నపాటి వర్షం వచ్చినా లేదా నీరు ఎక్కువగా వచ్చినా రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుండేది. దీనిపై వైసిపి నాయకులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదు. ఇటీవల ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృష్టికి ఈ సమస్యను స్థానిక టిడిపి నాయకులు షరీన, ఇమ్రాన్‌లు తీసుకెళ్లారు. దీంతో వెంటనే నిధులు మంజూరు చేయించారు. నాలుగు రోజుల క్రితం మంత్రి నారాయణ చేతుల మీదుగా నగరంలోని పలు డ్రైనేజీలు, రోడ్లకు భూమి పూజ చేశారు. తాజాగా ఇందుకు సంబంధించిన పనులు కాలనీలో ప్రారంభమయ్యాయి. దీనిపై స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. పదేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపారని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమస్య ఉందని చెప్పిన వెంటనే పరిష్కారం చూపించే నాయకుడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అని స్థానిక టిడిపి నాయకులు కొనియాడారు. ఈ పనులను మాజీ కో ఆప్షన్ సభ్యురాలు షరీన, 20వ డివిజన్ ఇన్‌చార్జ్ ఇమ్రాన్ షైక్, టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీప్రసాద్, డివిజన్ నాయకులు వేణు, ఖాజు, దాదాపీర్, అలీ, తదితరులు పరిశీలించారు.

# కురుకుంటలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు

అనంతపురం రూరల్, జులై 23 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కురుగుంట మరియు సజ్జలకాలువ గ్రామాల్లోని రైతు సేవా కేంద్ర పరిధిలో బుధవారం మండల వ్యవసాయ అధికారి ఏ. వెంకట కుమార్ ఆధ్వర్యంలో పొలం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ.వెంకట కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025 లో వేరుశనగ వేసిన రైతులు 3045 రోజులకు లోపు జిప్సం వేసుకున్నట్లయితే కాయల సైజు,నాణ్యత,పెరిగి నూనె శాతం కూడా పెరిగి,దిగుబడి పెరుగుతుందన్నారు.అలాగే పచ్చ పురుగు నివారణకు మొదటి దశలు వేప నూనెను మరియు సర్ఫ్ కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. కంది, జొన్న మరియు ఆముదము చేసుకోవాలన్నారు. ఉద్యాన విస్తరణ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ రైతులకు నూరు శాతం సబ్సిడి ఇవ్వడం జరుగుతుందని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఆముదం పంటలో దాసరి పురుగు లేదా నామాలపురుగు నివారణకు విత్తనశుద్ధి సాయంట్రా నిలిప్రోల్, థాయోమిథాక్సమ్ తో విత్తనశుద్ధి చేసుకున్నట్లు అయితే తొలి దశలో పురుగు ఆశించకుండా ఉంటుంది. అలాగే క్లోరాంట్రోనిలిప్రోల్ 0.4 ఎం ల్ ఇమామెక్టిన్ బెంజాయేట్ 1 గ్రామ్ ఇండోక్సికార్బ్ 0.5ఎం ల్ ,1లీటర్ నీటికి కలిపి మొక్క బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.ఆముదంలో బూజు తెగులు నివారణకు ఫ్లూబెండిమేడ్ ఫేమ్ పిచికారి చేసుకోవాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి యు.భాగ్యశ్రీ, గ్రామ రైతులు, గ్రామ ఉద్యాన సహాయకులు లోకేశ్వరి ఎంపీఇఒ లు అనుపమ,నిర్మల మరియు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతులు సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలి: ఏవో వెంకట కుమార్.



రైతులకు సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పిస్తున్న ఏవో

అనంతపురం రూరల్, జులై 23 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలంలోని ప్రతి రైతు సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట కుమార్ తెలిపారు. రూరల్ మండల పరిధిలోని కురుగుంట, సజ్జలకాలువ గ్రామ సేవా కేంద్రం పరిధిలో సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సు రైతు లతో నిర్వహించి ఈ హక్కు నుంచి ఎటువంటి సమాచారం సేకరించవచ్చని విషయాలను రైతులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి యు.భాగ్యశ్రీ, ఉద్యాన విస్తరణ అధికారి శ్రీనివాసులు మరియు ఆ గ్రామల రైతులు పాల్గొన్నారు.

చంద్రబాబు మేనిఫెస్టో రీకాలింగ్ సూపర్ సిక్స్ హామీల పై

# ప్రజల్లోకి వెళ్లిన వైఎస్సార్‌సీపీ నాయకులు



రీకాలింగ్ చంద్రబాబు స్కానర్‌ను చూపిస్తున్న వైసీపీ నాయకులు

బుక్కరాయసముద్రం జూలై 23 ప్రభాతవార్త

చంద్రబాబు మేనిఫెస్టో రీకాలింగ్ సూపర్‌సిక్స్ హామీల పై ప్రజల్లోకి వెళ్లిన వైఎస్సార్సీపీ నాయకులు బుదవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని పి.కొత్తపల్లి,పసులూరు గ్రామంలో రీకాలింగ్ చంద్రబాబు కార్యక్రమం శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఆదేశాలమేరకు వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామాల్లో ఇంటింటికి చంద్రబాబు మోసాలను ప్రజలకు గుర్తుచేస్తు వివరించారు. చంద్రబాబు నాయుడు గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పించిన విధానాన్ని ప్రజలకు వివరిస్తూ టిడీపి పార్టీ మేనిఫెస్టోలోని అవాస్తవాల పై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలను మళ్ళీ మోసం చేయ డానికి టీడీపి యత్నిస్తున్నట్లు నేతలు విమర్శించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి తోపాటు జడ్పిటీసీ నీలం భాస్కర్,పూల నారా యణ స్వామి, ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ వరికూటి కాటమయ్య, బయప రెడ్డి, లక్ష్మీనారాయణ,అమ్మవారిపేట ముత్యాలురంగా, జంతులూరు రామ్మోహన్ రెడ్డి, మడకశిర చంద్రమోహన్,నరేష్,చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసురెడ్డి, కాల్వ నారాయణస్వామి, బుల్లే రాజ, చెరుకూరి ఆది,నిమ్మల భాస కర్,మాజీ డీలరు సత్తి, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డితో పాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలపాటి దీన్ని ఆంజనేయస్వామి హుండీ ఆదాయ లెక్కింపు

నల్లచెరువు జూలై 23. ప్రభాతవార్త.



స్వామివారి హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న ఈవో మురళీకృష్ణ

నల్లచెరువు మండల పరిధిలోని పాల వాటి దీన్ని ఆంజనేయస్వామి దేవస్థానం నందు బుధవారం ఆలయ ఈవో మురళీకృష్ణ ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో స్వామి వారి హుండీ ఆదాయాన్ని లెక్కింపు కార్యక్రమంను నిర్వహించారు ఈ ఏడాది 11 03 2025 నుంచి 23 07 2025 వరకు స్వామివారికి భక్తులు ముడుపులు. కానుకలు సమర్పించిన నాలుగు నెలల పాటు చెల్లించగా వచ్చిన .2.85.150 ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో మురళీకృష్ణ పేర్కొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నవారు దేవాదాయ ఇన్స్పెక్టర్ ప్రసాద్. ఆలయ అర్చకులు నాగరాజు. ఆంజనేయులు దాస్, సంజీవ్.రెడ్డప్ప. ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**డి పట్టా ఆచూకీ తెలపగలరు**

అనంతపురం జిల్లా పుట్లూరు మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన పుట్లూరు సుధ W/o భైరవేశ్వరరెడ్డి అనే రైతుకు చెందిన తహసీల్దార్ జారీ చేసిన DArdis:13/1418 తేదీ 1/8/2009 నెంబర్ గల వ్యవసాయ భూమి అప్పగింత పట్టా పోగొట్టుకొన్నాము. ఎక్కడ వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే పుట్లూరు మండలం పోలీస్‌స్టేషన్లో గానీ, రైతు ఫోన్ నెంబర్ **7013400588** కు సమాచారం ఇవ్వండి.

